# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ప్రతి భారతీయునికీ, దేశ యువతకు ప్రేరణాత్మకమైన వ్యక్తి భగత్ సింగ్ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్‌లో కొనియాడారు.**
2. **భారతదేశపు మహిళలు ప్రతి రంగంలోనూ తమ సత్తాను చాటుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.**
3. **మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నో ఉపయోగకరమైన, ఆసక్తికర విషయాలను ప్రజలకు తెలియజేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.**
4. **నవయుగ కవి చక్రవర్తి, అభ్యుదయ కవి గుర్రం జాషువా జయంతి ఈరోజు.**

==========================

ప్రతి భారతీయునికీ, దేశ యువతకు ప్రేరణాత్మకమైన వ్యక్తి భగత్ సింగ్ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్, మనసులోని మాట కార్యక్రమం 126వ సంచికలో తన మనసులోని భావాలను ఈరోజు ఆయన ప్రజలతో పంచుకున్నారు. ఈరోజు భగత్ సింగ్ జయంతి సందర్భంగా దేశానికి ఆయన సేవలను ప్రధానమంత్రి ప్రజలకు వివరించారు.

దేశం కోసం ఉరిశిక్షను అనుభవించే ముందు ఉరితో కాకుండా నేరుగా తూటాలను పేల్చి ప్రాణాలను తీయండని ఆంగ్లేయులకు భగత్ సింగ్ లేఖ రాసినట్లు ప్రధానమంత్రి తెలిపారు. ఈ వాక్యాలు ఆయన అనంతమైన సాహసానికి గుర్తు అని మోదీ పేర్కొన్నారు.

మరోవైపు లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. భారతీయ సంస్కృతి, సంగీతాలలో ఆసక్తి ఉన్న ఎవరైనా కూడా ఆవిడ పాటలను విని పరవశానికి లోనుకాకుండా ఉండలేరని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న స్నేహ బంధాన్ని ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు.

--------------------------

వ్యాపారం నుంచీ క్రీడల వరకూ, విద్య నుంచీ సైన్స్ వరకూ ఏ రంగాన్ని తీసుకున్నా, భారతదేశపు మహిళలు ప్రతి రంగంలోనూ తమ సత్తాను చాటుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్, మనసులోని మాట కార్యక్రమం 126వ సంచికలో తన మనసులోని భావాలను ఈ రోజు

ఆయన ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ నావికాదళానికి చెందిన లెఫ్టనెంట్ కమాండర్ దిల్నా,లెఫ్టనెంట్ కమాండర్ రూపలతో ఆయన ఫోన్ లో మాట్లాడారు. నావికా సాగర్ పరిక్రమ(ప్రదక్షిణ)"లో భాగంగా వారు చేసిన సాహసయాత్రలో 47 వేల 500 కిలోమీటర్లు దూరం ప్రయాణించినట్లు ప్రధానమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా వారి ధైర్య సాహసాలను ప్రధానమంత్రి మెచ్చుకున్నారు.

---------------------------

మహాత్మ గాంధీ ఎప్పుడూ స్వదేశీ వస్తువులను కోనుగోలు చేయాలని చెప్పేవారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుర్తు చేశారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్‌లో ప్రధానమంత్రి ఈరోజు మాట్లాడారు. అక్టోబర్ 2వ తేదీన ప్రతీ ఒక్కరు ఏదో ఒక ఖాదీ వస్తువును తప్పకుండా కొనాలని మోదీ ప్రజలకు పిలుపునిస్తూ..

వాయిస్... 35 సెకన్లు

---------------------------

శుభ్రత కేవలం ఇంటి నాలుగు గోడల వరకే పరిమితం కాకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్ లో ఈరోజు మాట్లాడారు. వీధి, చుట్టు పక్కల పరిసరాలను, గ్రామం, ప్రతి చోటా శుభ్రత చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రధానమంత్రి పేర్కొంటూ..

వాయిస్...15 సెకన్లు

---------------------------

మన దేశ వస్తువులు కొనడం ద్వారా యువ వ్యాపారస్తుడి కలలకు రెక్కలను ఇస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్ కార్యక్రమం 126వ సంచికలో తన మనసులోని భావాలను ఈరోజు ఆయన ప్రజలతో పంచుకున్నారు. ఈసారి చేసుకునే పండగలతో పాటు జి.ఎస్.టి పొదుపు ఉత్సవం కూడా జరుగుతోందని ప్రధానమంత్రి మోదీ తెలుపుతూ..

..వాయిస్..36 సెకన్లు

---------------------------

మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నో ఉపయోగకరమైన, ఆసక్తికర విషయాలను ప్రజలకు తెలియజేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అనంతపురంలో మంత్రి సత్య కుమార్ ప్రజలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఈరోజు వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 28 సెకన్లు

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' ద్వారా కేంద్రప్రభుత్వం

దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని ఎలా బలోపేతం చేసిందో ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ ( 1.11 సెకన్లు )

----------------------------

నవయుగ కవి చక్రవర్తి, అభ్యుదయ కవి గుర్రం జాషువా జయంతి ఈరోజు. సామాజిక ప్రయోజనం ఆశించి పలురచనలు చేసిన జాషువా గుంటూరు జిల్లా వినుకొండలో 1895 సెప్టెంబర్ 28వ తేదీన జన్మించారు. సంఘంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలన్న ధృడ సంకల్పంతో శక్తివంతమైన కావ్యాలను, గబ్బిలం, ఫిరదౌసి, కాందిశీకుడు వంటి ఎన్నో గొప్పరచనలు చేసిన గుర్రం జాషువాకు 1970 సం॥లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేసింది.

గుర్రం జాషువా జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఆయనకు నివాళులర్పించారు.

----------------------------

ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి పెరగడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను ఈరోజు జారీ చేశారు. ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5.93 లక్షల క్యూసెక్కులుగా ఉందని తెలిపారు. దీంతో 69 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. లంక గ్రామాల ప్రజలను జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు.

----------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద తీరం దాటిందని, ఇది పశ్చిమ దిశగా కదులుతూ ఈరోజు బలహీనపడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారి ఎమ్. వెంక్రటావు తెలియజేశారు.

=====================